## ప్రజలకు వారధిగా ప్రజాపక్షం...




# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం


కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 16 జనవరి , 2025 | పేజీలు :06

### ఫ్లిప్ కార్టు పేరుతో
# మోసం

క్రెడిట్ కార్డు నుంచి రూ. 34.600 మాయం

లబోదిబోమంటున్న వ్యవసాయ కూలీ




## అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు
# లబ్ధి చేకూర్చాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : ప్రభుత్వం జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించే 4 నూతన కార్యక్రమాల ద్వారా పారదర్శకంగా అర్హులకు లబ్ధి చేకూర్చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం పెద్దపల్లి లోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై నిర్వహించిన పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్




అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టాదార్ పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్ , రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్,ఆహార శుద్ధి పరిశ్రమ), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం

తరువాయి 3లో

### ఎసిబి వలలో
## 'సబ్ రిజిస్ట్రార్'




## సంక్షేమ పథకాల అర్హుల జాబితాను రూపొందించాలి

### కలెక్టర్ వెంకటేశ్ దోత్రే




# ప్రజా సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం

గర్రెపల్లి మండలం ఏర్పాటునకు కృషి

- ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బిఆర్ఎస్ కుటిల యత్నాలు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

ప్రజా పక్షం /సుల్తానాబాద్ : రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన లక్ష్యం అని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.అర్హులైన అందరికీ త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం కొత్త తెల్ల రేషన్ కార్డు లు జారీ చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించే తలపెట్టిన సిసి రోడ్డు పనులను బుధవారం ఎమ్మెల్యే విజయ రమణారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేయడం



జరుగుతోందని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ఎంతమంది అర్హులు ఉంటే అన్ని కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులను అందిస్తామన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ఒక్క తెల్ల రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఈనెల 26 నుండి రైతు కూలీలకు నెలకు రూ.1 వేయి చొప్పున సంవత్సరానికి 12 వేలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే రైతు భరోసా ఎకరానికి రూ.12 వేలకు పెంచడం జరిగింది అన్నారు. త్వరలోనే గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు. అర్హులైన అందరికీ దశలవారీగా ఇండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. తాను ఎన్నికల్లో హామీ ఇవ్వనప్పటికీ గర్రెపల్లి గ్రామం కేంద్రంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలతో నిత్యం ప్రజల కోసం కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఎమ్మెల్యే

తరువాయి 3లో

### బండలవాగు ప్రాజెక్టుతో సాగుభూములకు
# 'ఎల్లంపల్లి' నీరు

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపలి జిల్లా పాలకుర్తి మండలం కుక్కల గూడూర్‌లోని బండలవాగు ప్రాజెక్టు ద్వారా 15 వేల ఎకరాల సాగు భూములకు ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని ఎత్తిపోతల ద్వారా అందిం చను న్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తెలిపారు. కుక్కలగూడూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథు లు గా ఎమ్మెల్యే దంపతులు మక్కన్‌సింగ్, మనాలి ఠాకూర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను పాదయాత్ర చేసినపుడు ఇచ్చిన హామీ మేరకు బండలవాగు ప్రాజెక్టు ద్వారా ఎల్లంపల్లి నీటిని ఇచ్చేందుకు ఎత్తిపోతలు సిద్ధంగా ఉందన్నారు. త్వరలో ఈ పథకాన్ని మంత్రులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎడ్లబండ్ల ఊరేగింపు, ముగ్గుల పోటీలు, గంగిరెద్దులు, కోడిపుంజులు, ముగ్గుల పోటీలు, పతంగులు



ఎగు రవేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కుక్కల గూడూర్ గ్రామం అంటే తనకు చాలా ప్రేమ అన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజలు సంతోషంగా ఉండడానికి, గ్రామ అవసరాలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం



ప్రజాపక్షం/ కాసిపేట :మంచిర్యాల జిల్లా కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం బుధవారం పలు ప్రభుత్వ పథకాల అములులో భాగంగా పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ అధికారులకు రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ పథకాలపైన లబ్ధిదారుల ఎంపిక కొరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ భోజన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రత (రేషన్) కార్డులో మంజూరుకై కుల గణన సర్వే (ఎస్ఇఇపిసి) ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను పంచాయతీ కార్యదర్శులకు అందజేసి అర్హులైన వారిని గుర్తించి గ్రామసభ నిర్వహించి జాబితాను గురువారం రోజు సమర్పించాలని తెలియజేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద గ్రామాలలో భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి 12 వేల రూపాయల చొప్పున రెండు విడతల్లో 6000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించబడుతుందని ఎంపిడిఒ సత్యనారాయణ సింగ్ తెలిపారు. వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ మాట్లాడుతూ రైతు భరోసా పథకం కింద పంట పెట్టుబడి సహాయాన్ని సంవత్సరానికి ఎకరాకు 12000 రూపాయలు పెంచినందున, భూ భారతి పోర్టల్లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తరణం ఆధారంగా అర్హులైన వ్యవసాయ పట్టాదారులను గుర్తించాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపిడిఒ సత్యనారాయణ సింగ్, ఎంపిఒ ఎస్కె సేఫ్దర్ అలీ, వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్, ఎపిఒ నవీన్, లక్ష్మీ నారాయణ,పంచాయతీకార్యదర్శులు, ఇజిఎస్ పాల్గొన్నారు.

## పిసిసి లీగల్‌సెల్ కన్వీనర్ పుట్టినరోజు వేడుకలు



ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక న్యాయవాది, పిసిసిలీగల్‌సెల్ కన్వీనర్ గడమల్ల వరలక్ష్మి రాకేష్ పుట్టినరోజు వేడుకలను బుధవారం జరిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వరలక్ష్మికి పుట్టినరోజు శుభాకాంక్షలుతెలిపిఆశీర్వదించారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలోని ప్రగతి నిరాశ్రయుల ఆశ్రమ కేంద్రంలో పేదలకుబియ్యం,చిన్నారులకుబహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోసామాజిక సేవకులు,కాంగ్రెస్‌పార్టీనాయకులు పాల్గొన్నారు.

## ఇఫ్టూల విలీన గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాపక్షం/గోదావరిఖని : భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) విలీన సభ ఈనెల 18న కొత్తగూడెంలో జరగనున్నది. విలీన సభ గోడ పత్రికను బుధవారం గోదావరిఖని గంగానగర్‌లో లారీ డ్రైవర్ కార్మికులతో కలిసి సమాఖ్య నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మిక హక్కులను హరిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణలను కార్మికులు ప్రతిఘటించాలన్నారు. మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు ఎం.మహిపాల్, అసంపల్లి సతీష్, గజ్జల వెంకటి, జనగాం రాజన్న, ఆకుల సురేష్, ఎస్.సత్యనారాయణ, దివాకర్, అనిల్ దుబ్బ, రాజయ్య, ఏనుగంటి సతీష్‌లు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో పతంగుల పండుగ



ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖని పిజికాలేజీ మైదానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఖని కల్చరల్ క్లబ్ వారు పతంగుల పండుగ నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొని, భోగి మంటను వెలిగించి, పతంగులను ఎగురవేశారు. ఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన రాజకీయ నాయకులు, సింగరేణి కార్మికులు, వ్యాపారవేత్తలు, యువకులు, విద్యార్థులు, ప్రజలు, వారి కుటుంబసభ్యులతోపాటు క్లబ్ నిర్వహణ కమిటీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి రూ.25వేల అందజేత



ప్రజాపక్షం/రామగిరి:రామగిరి మండలం సెంటినరీ కాలనీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి లక్ష పసుపు కొమ్ముల కుంకుమార్చన పూజలో కలవచర్ల గ్రామానికి చెందిన రేండ్ల శారద కుమారస్వామి దంపతులు. బుధవారం ప్రత్యేకపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి శుక్రవారం నిత్య ప్రసాద వితరణ రేండ్ల శారద కుమార స్వామి దంపతులు చేస్తుండగా, సేవలను గుర్తించి ఆలయ ఇంచార్జ్ దొంతుల సురేష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.కల్వచెర్ల ఆర్యవైశ్యులు ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి గర్భగుడిలో ఒక ఏసీ కావాలి అని అడిగిన వెంటనే స్పందించి 25,00000 రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకి రేండ్ల శారద కుమారస్వామి దంపతులు అందజేశారు. రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో మరియు వారు ఎంచుకున్న రంగంలో అన్నింట విజయం సాధించాలని ఆ అమ్మవారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కల్వచర్ల గ్రామ ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు రావికంటి గుండయ్య , జనరల్ సెక్రెటరీ బెజవాడ అశోక్ , ఉపాధ్యక్షులు గుండ శంకరయ్య, జిల్లా ఆర్యవైశ్య ప్రెసిడెంట్ నలమాను ప్రభాకర్ , ఇంచార్జ్ దొంతులసురేష్ , ముస్త్యాల శ్రీనివాస్, ఆలయపూజారి పాల్గొన్నారు.

## కోరుకంటి క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నియోజకవర్గ స్థాయి కోరుకంటి ప్రీమియర్ లీగ్ 4వ సెషన్ క్రికెట్ పోటీలు రామగుండం నగరపాలక 9వ డివిజన్ జనగామ గ్రామంలో ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంటులో మొత్తం 24 జట్లు పాల్గొనున్నాయి. రామగుండం నియోజకవర్గంలోని యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గత 5 సంవత్సరాలుగా ఎంతగానో కృషి చేశారని ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్థానిక డివిజన్ కార్పొరేటర్ జనగామ కవిత సరోజిని తెలిపారు. విజేత జట్టుకు రూ.20 వేలు, ద్వితీయ జట్టుకు రూ.10 వేలు, తృతీయ జట్టుకు రూ.5 వేలు నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు జితేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గంగానగర్ పట్టణ అధ్యక్షులు అచ్చ వేణు, 5 ఇంక్లైన్, రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డు రవీందర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, గంగానగర్ ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, 9వ డివిజన్ అధ్యక్షులు కలవేణి రవీందర్, బుర్రి వెంకటేష్, కర్రావుల రామరాజు, బదావత్ సారయ్యనాయక్, ఎండి.అతరుద్దీన్, కోడి రామకృష్ణ, కొరి ఓదేలు, రమేష్, తిరుపతిలు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కౌన్సిల్ శ్రీహర్షరెడ్డి పర్యటన



ప్రజాపక్షం/రామగిరి:సింగరేణి సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ శ్రీహర్షరెడ్డి బుధవారం రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో పర్యటించారు. జి.యం. కార్యాలయానికి విచ్చేసిన వారిని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు సన్మానించారు. ఈ సందర్భంగా రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలకు సంబంధించిన పెండింగ్ కోర్టు కేసులు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిప్యూటీ ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య, డిపిఎం గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పతంగుల పంపిణీ



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్:వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగుల పంపిణీ చేశారు. సంక్రాంతి పర్వదిన్నాని పురస్కరించుకొని ఆసిఫాబాద్ పట్టణంలోని స్థానిక సరస్వతి శిశు మందిర్ ఆవరణలో వాసవి క్లబ్ సభ్యులు చిన్నారులకు పతంగుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో చిన్నారులు పతంగులు గాలిలోకి లేపడంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ సభ్యులు ఎక్కిరాల శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాత శ్రీనివాస్, ముక్కా కృష్ణమూర్తి, కోశాధికారి కిషోర్, సభ్యులు వేణుగోపాల్, రవీందర్, రమేష్ జగదీష్, శ్యామ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

**క్యాలెండర్ ఆవిష్కరణ.....**

పట్టణంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2025 సంవత్సరానికి గాను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అంతర్జాతీయ నాయకులుమాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలను మరింత విస్తరించాలని, రక్తదాన శిబిరమును ఏర్పాటు చేయాలని, వాసవి క్లబ్ కమిటీ సభ్యులను పెంచాలని తెలిపారు.

## సంక్రాంతి పండుగ ప్రతీ ఇంట వెలుగులు



ప్రజాపక్షం/గోదావరిఖని : సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో వెలుగులు ఇవ్వాలని, ఆర్జీ1 సింగరేణి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కె.వి.శిరీష అన్నారు. ఎన్‌టిపిసి అన్నపూర్ణకాలనీలో హిందువాహిని, మేడి తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళల ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా ఆమె హాజరై ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించారు. పలువురు మాట్లాడుతూ మన సంస్కృతి అర్థం పట్టేలా మహిళలు ముగ్గులు వేశారని, బసవన్నల ఆటపాటలు, మనకే స్వంతమైన ఆచారాలు పండుగ సంతోషాన్ని పంచాలన్నారు. ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సేవా సమితి జాయింట్ సెక్రెటరీ బీనా సింగ్, ఇందారం సునీత, కొంక అన్నపూర్ణ, హిందువాహిని బాధ్యులు సంతోష్ రెడ్డి,సతీష్,శ్రీకాంత్,సాయి,చిరంజీవి,ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి కనుమ వేడుకలు



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలంలో మంగళ, బుధ వారాలలో సంక్రాంతి,కనుమ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాలలో దేవాలయాలలో పూజలు నిర్వహించారు. మహిళలు ఇండ్లలో వ్రతాలు నిర్వహించారు. కనుమ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు ఒకరింటికి ఒకరు వెళ్లి కుంకుమ బొట్టు పెట్టుకుంటూ, నోముకున్న వస్తువులను అందించి, కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. బంధువులు, చుట్టాలతో ప్రతి ఇంటింటా సంబరాలు ఘనంగా జరిగాయి.

# ఘనంగా సంక్రాంతి వేడుకలు



**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణంలోని తబితా బాలల సంరక్షణ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఆశ్రమ పిల్లలకు సంక్రాంతి ఫలహారాలు. పతంగులు అందించి శుభాకాంక్షలు తెలిపినట్లు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దెల దినేష్ తెలిపారు. సీనియర్ కళాకారుడు రేణికుంట్ల రాజమొగిలిని సంక్రాంతి అవార్డుతో ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఆశ్రమ నిర్వాహకులు భూక్య వీరేందర్ నాయక్ పాల్గొన్నారు.

# లక్ష్మీ దేవి పట్నానికి విరాళం అందజేత



ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో లక్ష్మీ దేవి పట్నాలకి తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, యువ నాయకులు శ్రీను బాబు ఆదేశాల మేరకు లక్ష్మీ దేవి ఆలయ కమిటీకి రూ.10వేలను విరాళం ముత్తారం మండల ఓబీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం కుమార్ స్వామి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన పీర్ పహాడి దర్గా ఉర్సు ఉత్సవాలు

**ప్రజాపక్షం/రామగిరి:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని బేగంపేట గుట్టపై గల సయ్యదీన పీర్ పహాడి బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉర్సు ఉత్సవాలకు గాను రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుంటారు. అలాగే పీర్ పహాడి సాబ్ కు బేగంపేట గ్రామంలో నుండి గంధం ( సందల్) బజా భజంత్రీల మధ్య తీసుకువచ్చి స్వామి వారికి సమర్పిస్తారు. బేగంపేటతో పాటు కాగజ్ నగర్ మంథని పెద్దపల్లి, కమాన్ పూర్ ప్రాంతాల నుండి గంధం తీసుకువచ్చి సమర్పిస్తారు. ఇప్పటికే భక్తుల సౌకర్యం కోసం నిర్వాకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. గుట్టపై వరకు విద్యుత్ దీపాలను అలంకారంతో ఏర్పాటు చేశారు. అలాగే గంధాన్ని గుర్రంపై తీసుకురా



వడం జరుగుతుంది. గురువారం రోజున ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తారు. అలాగే భారీ ఎత్తున భక్తులు హాజరై స్వామి వారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుంది.

# పండగపూట అంధకారం బంధంలో సంక్రాంతి



కాలనీల్లో వెలగని వీధిలైట్ల చిత్రం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండల కేంద్రంలోని కొత్తబస్టాండ్ నుండి వీధిలైట్లు వెలగడం లేదని మండల వాసులు తమ అసహనానికి గురవుతున్నారు. సంక్రాంతి పండుగ కూడా చీకటితో ఉండటంతో అంతా బోసిపోయిన చందంగా మారింది, మేజర్ మండల పంచాయితి అధికారులు పట్టించుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. దుకాణ సముదాయం వద్ద తప్ప రోడ్ల వెంట వెలుతురు కనబడక పోవడంతో రాత్రిళ్ళు ప్రయాణికులు,పాదచారులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ప్రజలు చెబుతున్నారు.గత నెల రోజుల నుండి రాత్రుళ్ళు వెలుతురు కనబడక పోవడంతో చాల మంది అయోమయంలో పడుతున్నారు. ఎవరికి చెప్పాలో, చెప్పినా అధికారులు అసలు పట్టనట్లే ఉంటున్నారా అనే సందిగ్ధంలో ఉన్నారు.పండగ అనే సందడి కూడా కనబడకుండా పోయిందని గ్రామస్తులు అసహనంతో ఉంటున్నారు.ప్రజాప్రతినిధులకు చెప్పుకుందామంటే సర్పంచి లేకపాయేనని అంటున్నారు.అధికారుల దృష్టికి తీసుకవెల్లితే అసలు మరమ్మతులు చేస్తారో లేదోనని మీడియా ముఖంగా తమ బాదను వెల్లగక్కుతున్నారు.ఇకనైన గ్రామపంచాయితి అధికారులు,ప్రత్యేకాధికారి కల్పించుకుని వీధిలైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎల్లారెడ్డిపేట మండల ప్రజలు కోరుతున్నారు.

# కమనీయం శ్రీగోదాదేవి కల్యాణం

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో శ్రీగోదాదేవి రంగనాథస్వామి కల్యాణోత్సవం ఘనంగా జరిపారు. శ్రీగోదా రంగనాయకస్వామి ధనుర్మాస పూజలను నిర్వహించారు. భక్తులు శ్రీగోదాదేవి రంగనాథస్వామిని దర్శించుకుని కల్యాణ పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి కమ్మల చంద్రశేఖరశర్మ, గురుస్వామి గోపగోని రాములు గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోలహలం శ్రీనివాసరావు, తాటిపెల్లి శివప్రసాద్, జాగటి శ్రీకాంత్, కౌశిక రమణ, కట్కూరి ఆత్మలింగం, తాటిపెల్లి కృష్ణమూర్తి, తూంద్ర శ్రీనివాస్‌పటేల్, మద్దికుంట శంకర్, ఎల్.రవికుమార్, ఇ.శ్రీనివాస్, అంజయ్య, పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం

(మొదటిపేజి తరువాయి)

మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తోందని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారమే దీనికి అద్దం పడుతుందని చెప్పారు. ప్రభుత్వం పై నిత్యం ఏదో ఒక అంశంను తీసుకొని బురద జల్లుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ముందు పెట్టి బీఆర్ఎస్ అగ్ర నాయకులు పలు కార్యక్రమాల్లో కావాలని రాద్ధాంతం సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. కరీంనగర్ లో ఇటీవల జరిగిన సంఘటన లో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరు ను చూసి ప్రజలు ఆయన పట్ల, టిఆర్ఎస్ పట్ల అసహ్యం వ్యక్తం చేస్తున్నారని విజయ రమణారావు అన్నారు. కౌశిక్ రెడ్డి చెబుతున్నట్టు అసలు ప్రజా సమస్యలు ఆయన ప్రస్తావించలేదని, కేవలం రాజకీయ అంశాలు, వ్యక్తిగత దూషణలు చేశారని ఇందుకు తానే ప్రత్యక్ష సాక్షి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బండారి రమేష్, నామని రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, మాజీ వార్డ్ మెంబర్ లు, ముదిరాజ్ సంఘాల నాయకులు, ఎంపీడీవో, పంచాయతీ రాజ్ ఏఈ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఇరుముడి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖనిలోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప దీక్ష చేపట్టి శబరిమలైకి స్వాములు వెళుతున్నారు. ఈ సందర్భంగా ఇరుముడి పూజల్లో, భిక్ష పెట్టే కార్యక్రమాల్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు ఆలయ కమిటీ సభ్యులు పట్టువస్త్రాలు అందజేయగా, అయ్యప్ప స్వాములు ఆశీర్వచనాలు ఇచ్చారు. అయ్యప్ప దీక్షా స్వాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమిటీల పేరుతో కాలయాపన

ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకుడు రేగుంట కేశవరావు

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** ఎస్‌సి రిజర్వేషన్ అమలుకు కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకుడు రేగుంట కేశవరావు ఆరోపించారు. బుధవారం అసిఫాబాద్ మండలం చిరకుంట గ్రామంలో నిర్వహించిన దండోరా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల గుండెచప్పుడు వినిపించేందుకు లక్ష డబ్బులతో ఆట, వేయి గొంతులతో పాట కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొందరి అవకాశవాదులకు ఎస్‌సి వర్గీకరణను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎస్‌సి వర్గీకరణ దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందుగా అమలు చేస్తానని మాట ఇచ్చి కాలయాపన చేయడం సరికాదన్నారు. హైదరాబాదులో నిర్వహించే కార్యక్రమానికి మాదిగ విద్యార్థులు, యువకులు, ఉద్యోగస్తులు ,మహిళలు, మాదిగ ఉప కులలు అధిక సంఖ్యలో కదలి రావాలని విజ్ఞప్తి చేశారు.

# ‘కుంభస్థలం’ సినిమా పోస్టర్ విడుదల



**ప్రజాపక్షం/పాలకుర్తి :** ఏకెఎస్ ఫిలిమ్స్ బ్యానర్‌పై కొత్త దర్శకుడు రాకీ శర్మన్ తెరకెక్కిస్తున్న విజువల్ వండర్ ‘కుంభస్థలం’ సినిమా టైటిల్ పోస్టర్‌ను సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బామ్లానాయక్‌తండా గ్రామంలో ఆవిష్కరించారు. పోస్టర్‌కు పాలాభిషేకం చేశారు. గ్రామానికి చెందిన బదావత్ సునీల్ అలియాస్ రాకీ శర్మన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. పాన్ ఇండియా స్థాయిలో అజార్ షైక్ నిర్మిస్తున్న ఈ సినిమా ఏప్రిల్‌లో విడుదల కానుంది. ఈ సినిమా విజయవంతం కావాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని బదావత్ సునీల్‌ను గ్రామస్థులు అభినందించారు.

# సంక్షేమ ఫలాలు లబ్ది చేకూర్చాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 202324 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. సామాజిక ఆర్థిక సర్వే కింద మన పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను 75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రొసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకోని, గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసుకొవాలని, ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా అత్యంత పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేయాలని అన్నారు. జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా కోపరేటివ్ అధికారి శ్రీ మాల , ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# సీటు బెల్టు ధరించండి... సురక్షితంగా ఉండండి...

మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్

**ప్రజాపక్షం/ఆర్మూర్** :రహదారి ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ఆర్మూర్ మునిసిపల్ కేంద్రంలోని తన కార్యాలయం ఆవరణలో జరిగిన రహదారి భద్రతపై అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 75 శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్ల జరుగుతున్నాయని, మిగిలిన 25 శాతం వాహన కండిషన్ బాగా లేకపోవడం వల్ల రోడ్డు కండిషన్ బాగా లేకపోవడం వల్ల జరుగుతున్నాయని తెలిపారు. పరిమితికి మించిన వేగంతో వాహనం నడపడం వల్ల, తాగి వాహనం నడపడం వల్ల, సెల్‌ఫోన్‌తో డ్రైవింగ్ చేయడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని, కాబట్టి వీటిని నివారించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ముఖ్యంగా యువత ఈ రోడ్డు ప్రమాదాల బారిన పడి మరణిస్తుండడం మనందరికి ఆందోళన కలిగిస్తున్న అంశమని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రవాణా కమిషనర్ నరేంద్ర మోహన్ ఆదేశాల మేరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. అవగాహన సదస్సులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలను కూడా నిర్వహిస్తున్నామని త్రైమాసిక పన్ను చెల్లించని వాహన దారులు జనవరి 30 లోపల పన్ను చెల్లించాలని, లేనిపక్షంలో తనిఖీల్లో పట్టుబడితే భారీ జరిమానాతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ రావు మాట్లాడుతూ జిల్లాలోవివిధ శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్మూర్ మోటారు వాహన తనిఖీ అధికారి వివేకానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, ప్రతివాహనం ఫిట్‌నెస్ కలిగి ఉండాలని, వాహనం నడిపే ప్రతి డ్రైవర్, సంబంధిత డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎంవిఐలు రాహుల్ కుమార్, కిరణ్ కుమార్, ఏవో ప్రహ్లాద్, ఏఎంవిఐలు శ్రీనివాస్, సాగర్, డాక్టర్ మధుశేఖర్, పవన్ కళ్యాణ్ వివిధ వాహనాల డ్రైవర్లు, వాహన దారులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందజేసిన సివిల్ జడ్జి

**ప్రజాపక్షం/ఆర్మూర్** :మండలంలోని ఇస్సాపల్లి గ్రామంలో ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సరళారాణి హాజరయ్యారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు హాజరై ఉత్సాహంతో ముగ్గులు వేశారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. అనంతరం సివిల్ జడ్జిలు మాట్లాడుతూ ఈఆర్ ఫౌండేషన్ వారి సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అనాదిగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను పండుగను మరువవద్దని వారన్నారు. ఈఆర్ ఫౌండేషన్ అధినేత, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ



రానున్న రోజుల్లో ఫౌండేషన్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు అందరి సహకారంతో నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, న్యాయవాది అమితాబ్ కిరాడ్, మునిసిపల్ కౌన్సిలర్ బదాం రాజ్‌కుమార్, రాంప్రసాద్, దొండి గంగామోహన్, సదక్ ప్రమోద్, కొండి రాంచందర్, పిప్రి మాజీ ఎంపిటిసి సాయన్న, ఇస్తక్ అహ్మద్, పోహార్ శేఖర్, బాబాగౌడ్, పాల్గొన్నారు.

# మోడీ, అరవింద్‌కు ముగ్గుతో యువతి ధన్యవాదాలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** :జిల్లాకు పసుపు బోర్డును సాధించటం పట్ల అరవింద్‌కు ఓ యువతి వినూత్నంగా ధన్యవాదాలు తెలిపారు. నగరంలోని బోర్గాం(పి) కి చెందిన ఫొటోగ్రాఫర్ మల్లేష్ కుమార్తె చిన్నకరి భవాని కోటగల్లీలోని ప్రభుత్వ




జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతోంది. పసుపు బోర్డును నిజామాబాద్‌కు మంజూరు చేయించుకోవడమే కాక, జిల్లాకు చెందిన రైతు పల్లె గంగారెడ్డిని జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా నియమించటం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ బిజెపి నాయకులు యాదాల నరేష్ ఇంట్లో ధన్యవాదాలు తెలిపేలా ముగ్గు వేసింది. సంక్రాంతి పండగ సందర్భంగా వేసిన ముగ్గులో మోడీ, అరవింద్, కమలం పువ్వు చిత్రాలు గీసి వీరిద్దరిని ఇందూరు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొంది. కాగా సోషల్ మీడియా ద్వారా ఈ చిత్రాన్ని చూసిన ఎంపి అరవింద్ యువత వేసిన ముగ్గు తనను మంత్రముగ్ధుల్ని చేసిందని, తమ పట్ల యువతికి ఉన్న అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు. సంబంధిత ముగ్గుల ఫొటోను ఎంపిఅరవింద్ మోడీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/మోర్తాడ్**:సంక్రాంతి పండగా సందర్భంగా నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు మంజూరు చేసిన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీచిత్రపటానికి నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో బుధవారం బిజెపి శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం వారు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ...బిజెపి మోర్తాడ్ శాఖ ఆధ్వర్యంలో పసుపు బోర్డును ప్రధాని మోదీ, పీయుష్ గోయాల నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపామన్నారు. మోర్తాడ్ మండల అధ్యక్షుడు పుప్పాల నరేష్ మాట్లాడుతూ.. బిజెపి ఇచ్చిన మాటకు కట్టుబడి పసుపు బోర్డును ప్రకటించిందన్నారు. గత 40ఏండ్ల రైతుల చిరకాల కోరిక పసుపు బోర్డు ను ప్రతి రాజకీయ పార్టీ రాజకీయం చేస్తూ వచ్చిన ప్పటికీ కేవలం ఒకే టర్ములోనే ఇచ్చిన మాటకు పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ఎంతో కృషి చేసి అసాధ్యాన్ని సాధ్యం చేసి చూపారన్నారు. దీంతో వారందరికీ రైతుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అదేవిధంగా కాంగ్రెస్



పార్టీ ఏదైతే షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని చెప్పారు. కానీ ఇప్పటికీ తెరిపించలేదని, సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల అధ్యక్షులు పుప్పాల నరేష్, కిసాన్ మోర్చా నాయకులు ఏలేటి సాయన్న, జెడి గంగారెడ్డి, తీగల రమేష్ రెడ్డి, బిజిగంగారాం, కుంట శ్రీనివాస్, సంఘం అనిల్, కోరం ప్రకాష్, ఒల్లెం సంతోష్, గంగారెడ్డి, అప్పా మహిపాల్, సాయికుమార్, శివానంద్, రాకేష్, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు ఏర్పాటుపై బిజెపి నేతల సంబరాలు...



**ప్రజాపక్షం/మల్లాపూర్**: ఎన్నో ఏళ్లుగా పసుపు రైతుల ఆకాంక్షగా ఉన్న పసుపు బోర్డును ఇచ్చిన హామీ మేరకు ఎంపిధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని బిజెపి మండల శాఖ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద పసుపు బోర్డు ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రైతుల ఆకాంక్షను నెరవేర్చడంలో బిజెపి ప్రభుత్వం ఎల్లవేళలా ముందుంటుందని ఎన్నికల్లో హామీ ఇచ్చి తూచ తప్పకుండా పసుపు రైతుల ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చిందని, దీనికి కృషి చేసిన ఎంపీ ధర్మపురి అరవిందుకు ఈ ప్రాంత రైతులు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మీ, మండల ఉపాధ్యక్షులు లవంగా శివ, ప్రధాన కార్యదర్శి గడ్డం నర్సారెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు దేశెట్టి భూమేష్, భారతీయ కిసాన్ సంగ్ మండల అధ్యక్షులు కల్లెం మహిపాల్‌రెడ్డి, బీజేవైయం మండల అధ్యక్షులు నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు ముష్కరి రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు కిరణ్, రాజేందర్, సతీష్, రాజా గౌడ్, శ్రీనివాస్, మనోజ్, జలపతి, రాకేష్, గంగరాజం, తదితరులు ఉన్నారు.

# ఎంఎల్‌సి, ప్రభుత్వవిప్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/బీర్‌పూర్**: జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి రేకులపల్లి గ్రామాల్లో ఎస్సారెస్పీ నుండి ప్రభుత్వం చొరవతో ఒకటి టిఎంసి నీరు గోదావరిలోకి బుధవారం చేరడంతో రైతులు మండలంలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ నీటితో పంటలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ప్రాంతవాసులు అన్నారు. ఈ నీటి విడుదలకు ప్రత్యేకంగా కృషి చేసిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి వర్యులు ఎంఎల్‌సి జీవన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పోస్టరును ఆవిష్కరించిన ఎంఎల్ఎ సంజయ్‌కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్**:జగిత్యాల ఎంఎల్ఎ కార్యాలయంలో బుధవారం రోజున గురుకుల202526 ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం పోస్టరును జగిత్యాల ఎంఎల్ఎ డాక్టర్ సంజయ్‌కుమార్ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల బలోపేతానికి కృషి చేస్తుందని విద్యార్థులకు నాణ్యమైన భోజనానికి 40 శాతం డైట్ ఛార్జీలు పెంచడం జరిగిందని, జిల్లా అధికారులు సైతం గురుకులాల్లో ఒకరోజు బస చేయాలని బాధ్యతలను అప్పజెప్పారు. ఫిబ్రవరి 1లోగా అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేయాలని, అవసరమైన ధృవ పత్రాల సత్వర జారీ కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు అందుబాటులో ఉంటారని అవసరమైతే వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ గురుకుల ప్రిన్సిపాల్ సునీత, నాయకులు మనోహర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, దుమాల రాజ్‌కుమార్, సొల్లు సురేందర్, శేఖర్‌గౌడ్, రమణరావు, గుమ్ముల అంజయ్య, కుడుకల లక్ష్మణ్, జుంబర్తి శంకర్, పుల్ల మల్లయ్య, కొలగాని సత్యం, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో దొంగలు అరెస్టు...

**ప్రజాపక్షం/మల్యాల**: జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో మల్యాల మంజుల ఇంట్లో ఈనెల 4వ తేదిన అర్ధరాత్రి చోరీ జరిగిన సంగతి తెలిసిందే. అదేరోజు మల్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాగా, మంగళవారం రోజున కేసులోని ఇద్దరు ముద్దాయిలను పట్టుకొని, వారి వద్ద నుండి సుమారు మూడున్నర తులాల బంగారం,రెండుసెల్‌ఫోన్లు స్వాధీన పరుచుకొని విచారించగామల్యాలగ్రామానికి చెందినమ్యాక మహేష్, కుందబాబులుగా గుర్తించి వారిని రిమాండ్‌కు పంపించినట్లు ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు.

# జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌కు సన్మానం...

**ప్రజాపక్షం/మల్లాపూర్**:జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా ఇటీవలే నియమితులైన బిజెపి నేత పల్లె గంగారెడ్డిని బిజెపి మండలాధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. పసుపు రైతుల ఆకాంక్షను నెరవేర్చడం సంతోషదాయకమని రైతుల పక్షాన శుభాకాంక్ష లుతెలిపారు.ఆయనవెంటబిజెపినాయకులు ఉ న్నారు.

## దీర్ఘకాలిక సెలవుల్లో..ఎస్ఐ

**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ కమీషనర్ పరిధిలోని ఎడపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై వంశీకృష్ణ రెడ్డి లాంగ్‌లీవ్ పెట్టి వెళ్లినట్లు పోలీస్ స్టేషన్ సిబ్బంది తెలిపారు. గత మూడు రోజుల నుంచి ఆయన విధులకు హాజరు కావడం లేదు. వ్యక్తిగత అనారోగ్య కారణాలతో నెల రోజుల పాటు సెలవులపై వెళ్తున్నట్లు ఉన్నతాధికారులకు తెలిపినట్లు సమాచారం. తిరిగి ఆయన విధుల్లో చేరుతారో లేదో అనేది సందిగ్ధంలో ఉంది.

## గంగమ్మతల్లి పండగ

**ప్రజాపక్షం/కోటగిరి:**పొతంగల్ మండలం హంగర్గా మంజీరా నదిలో బుధవారం గంగమ్మ తల్లి పండగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతిఏటా కనుమ పండగలో భాగంగా గ్రామస్తులంతా కలిసి గంగమ్మ తల్లి పండగను చేసుకుమన్నారు. శ్రీ చైతన్య మహారాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రవచనాలు విన్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**ప్రజాపక్షం/ఎడపల్లి:**సంక్రాంతి పండగ పురస్కరించుకొని ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. యువజన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించగా ఐదు జట్లు పాల్గొన్నాయి. పోటీల్లో గెలుపొందిన జట్టుకు రూ.2222, రన్నరప్ జట్టుకు రూ.1111లను గ్రామానికి చెందిన యువకులు జక్కురాజ్ కుమార్, విజయ్ చందర్‌లు అందచేశారు. ఈ కార్యక్రమంలో పోచారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్ నీరడి రవికుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కు చిట్టిబాబు, సుంకరి సుదర్శన్, గోవింద్ రెడ్డి, ఎల్ఐసి గంగాధర్, నవీన్, బెజ్జంకి కొమురయ్య, గ్రామ కమిటీ కోశాధికారి కట్ట లక్ష్మయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంజన్ కుమార్, ప్రమోద్ రెడ్డి, కోలా పవన్ కుమార్, కట్ట సాయిలు,యూత్ కాంగ్రెస్ పోచారం, కాంగ్రెస్ నాయకులు కుమార్, భాజన్నోళ్ల అనిల్, వన్ పాల్గొన్నారు.

## వయో వృద్ధులకు కడ్డీ పోటీలు



**ప్రజాపక్షం/ఎడపల్లి:**కబడ్డీ పోటీల్లో యువతీయువకులే కాదు తాము సైతం పాల్గొని కబడ్డీ ఆట ఆడుతామని నిరూపిస్తున్నారు ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన 50ఏండ్లు పైబడ్డ వయోవృద్ధ రైతులు, సంక్రాంతి పండగ పురస్కరించుకొని వడ్డేపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన యువకులు గడ్డం శ్రీనివాస్, కత్తుల శంకర్, సరిదాస్‌ల ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఇందులో కేవలం 50ఏండ్లు పై బడ్డ వయోవృద్ధులు మాత్రమే పాల్గొనాలని నిబంధనలు పెట్టారు. అయితే గ్రామానికి చెందిన పలువురు వయోవృద్ధులు చురుకుగా పాల్గొన్నారు. వృద్ధ రైతులను గ్రూపులుగా విభజించి ఆట ఆడించారు. ఇందులో గెలుపొందిన వారికి రైతుకండువాలతోసన్మానించారు.

# వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు
సురకంటి చిన్నారెడ్డి

**ప్రజాపక్షం/ఆర్మూర్:**గ్రామీణ ప్రాంతాల్లో భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేస్తుందని ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి తెలిపారు. పేదలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పథకాలు అమలు చేస్తున్నారని వరు తెలిపారు. ఈనెల జనవరి 26న పథకాన్ని అమల్లోకి తెస్తున్నామన్నారు. అర్హులైన కుటుంబాలకు రెండు విడతల్లో రూ. 6 వేల చొప్పున ప్రతి ఏడాది రూ. 12 వేలు నేరుగా వారి ఖాతాలో కాంగ్రెస్ ప్రభుత్వం జమచేస్తుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో నమోదై 202324 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పనిచేసి, భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులని స్పష్టం చేశారు. అర్హులైన ఇందిరమ్మ ఇండ్లకోసం దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్క పేదవాడు కూడా అభద్రతకు లోను కావద్దని విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు ఇళ్ళను ప్రజాపాలన ప్రభుత్వం అందిస్తుందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో డబుల్ బెడ్‌రూం ఇళ్ళను నిరుపేదలకు ఇస్తామని కలలు కలగానే ఉంచిందని విమర్శించారు. పేదల కలను ప్రజా ప్రభుత్వం నిజం చేస్తుందని వారు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఈనెల 21 నుంచి 24 తేదీ వరకు నిర్వహించే గ్రామ సభల్లో లబ్ధిదారుల ముసాయిదా తుది జాబితా ఆమోదిస్తారని పేర్కొన్నారు. మొదటి విడతలో సొంత స్థలం ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనుందని వారు ఈ సందర్భంగా తెలుపుతూ ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులను విడుదల చేస్తారని, ఈ నిధులను నాలుగు దఫాలుగా జమ చేయనున్నారని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు కవితకు లేదు...



**ప్రజాపక్షం / బాన్సువాడ :**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతులకు రెండు లక్షల రుణమాఫీతో పాటు సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు 500 కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కాంగ్రెస్ నాయకులు యలమంచిలి శ్రీనివాస్ రావు, పాత బాలకృష్ణ అన్నారు. వర్ని మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత బాన్సువాడకు వచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఆమె చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తగిన బుద్ధిచెప్తారన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన నాటినుండి బాన్సువాడ నియోజకవర్గానికి ఎన్నిసార్లు వచ్చారో ప్రజలకు సమాదానం చెప్పాలన్నారు. ఉద్యమసమయంలో బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసిన వారికి ఎంతమందికి బిఆర్ఎస్ పార్టీ ప్రాధాన్యమిచ్చిందో బాన్సువాడ నియోజకవర్గ ప్రజలందరికి తెలుసన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ ఫలాలతో పాటు అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, కిషోర్ యాదవ్, నందు పటేల్, మంత్రి గణేష్, వెంకటరెడ్డి, బండి సాయిబు యాదవ్, నవీన్‌రెడ్డి, తదితరులున్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా ప్రొఫెసర్ డాక్టర్ పి.శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఉదయం జీజీహెచ్‌లో ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ నుంచి డాక్టర్ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. జీజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా ఉన్న ప్రతిమారాజ్‌ను తొలగించి అక్కడే పిల్లల వైద్యనిపుణులుగా ఉన్న శ్రీనివాస్‌ను ఇన్‌చార్జిగా నియమిస్తూ సోమవారం వైద్యారోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను ప్రొఫెసర్లు, వైద్యులు జూడాలు, ఆస్పత్రి సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నో ఆరోపణలు ఎదుర్కొని ఆ శాఖ మంత్రి ఆగ్రహానికి గురైన మార్పు రాకపోవటంతో పక్కన పెట్టినట్లు సమాచారం కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆస్పత్రిని గాడిలో పెట్టాలని రోగులు, జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన జట్లకు నగదు ప్రధానం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా మండలంలోని మల్లన్న పేట గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్ల కు నగదు బహుమతులు అందజేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గ్రామ యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా 10 జట్లు పాల్గొన్నాయి.కాగా ఇందులో విజేతగా నిలిచిన మల్లన్న పేట గ్రామానికి చెందిన జగడం బాయ్స్ యూత్ టీం కు భీమా సంతోష్ 3000 రూపాయల నగదును బహుమతి గా అందజేశారు. అలాగే రన్నర్ గా నిలిచిన పోలాస టీం కు 1500 రూపాయలను మాజీ వార్డ్ సభ్యులు కడమండ సుమన్ అందజేశారు. అనంతరం వాలీ బాల్ కోర్టులో ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ సహకారంతో ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్స్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తూ మండల, జిల్లాస్థాయి పోటీలలో సైతం ప్రతిభ కనబరచాలని క్రీడాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వెంగళపూర్ మాజీ సర్పంచ్ బలభక్తుల కిషన్, నాయకులు దుర్గం చంద్రయ్య,గొట్టిపలుకుల తిరుపతి,కళ్లెం రాజన్న, లక్కం మల్లయ్య, కడమండ నారాయణ,రమేష్, సుధాకర్, నరేష్, లక్కం ముని తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ సమ్మేళనం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**నగరంలో సరస్వతి విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. రెంజల్‌లోని సరస్వతి విద్యానికేతన్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు సందడి చేశారు. ఆనందాల నవ్వులే వెల్లివిరిశాయి. 200910 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం నగరంలోని ప్రైవేట్ హోటల్‌లో సమ్మేళనమయ్యారు. ఆనాటి జ్ఞాపకాలను విద్యార్థులు నెమరువేసుకున్నారు. ఆటల పాటలతో అలరించారు. అలనాటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయులు బిక్షపతి, వెంకటేశ్వర్లు, గంగాధర్, సురేష్, నాగేష్, పూర్వ విద్యార్థులు ప్రియాంక, అపర్ణ, యోగేష్, శివ, రాజు, ప్రవీన్, భరత్, బాగన్న పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర నూతన క్యాలెండర్ ను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తన నివాసంలో ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సున్నపు ఒడ్డెన్న, ప్రధాన కార్యదర్శి జనార్ధన్, కార్యదర్శి సున్నపు అశోక్, ముదిరాజ్ ఉపాధ్యక్షులు ఆంజనేయులు, యాసాడ రాజ్ కుమార్, మనోజ్ కుమార్, గుండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాగు ఉపయోగం కాని భూముల సర్వే


**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 26వ తేది నుంచి రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 16వ తేది గురువారం నుంచి మోర్తాడ్ మండలంలోని వివిధ గ్రామాలలో సాగుకు యోగ్యం కానీ భూముల సర్వే చేయడం జరుగుతుందని ఎవో హరిష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న డోన్కల్, వడ్డెట్, మోర్తాడ్, పాలెం గ్రామాలలో, 17న ధర్మోరా, డోన్‌పాల్, మోర్తాడ్, షెట్పల్లి గ్రామాలలో, 18న సుంకెట్, తిమ్మాపూర్ గ్రామాలలో సర్వే ఉంటుందన్నారు. ఆయా గ్రామాలలోని రైతులందరూ పైన తెలిపిన తేదిలలో గ్రామంలో అందుబాటులో ఉండి సర్వే పూర్తి చేయడంలో అధికారులకు సహకరించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ కోరారు.

## జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఇందూర్ సంక్రాంతి సంబరాలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఇందూర్ జెసిఐ అలుమ్నిక్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని ఇంద్రాపూర్‌లో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు గాలిపటాలు పంపిణీ చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెసిఐ ఇందూరు అధ్యక్షురాలు పెందోటి గౌతమి, కార్యదర్శి జైపాల్, పోగ్రాం చైర్మన్ కోడూర్ శ్రీనివాస్, నయన్, విజయానంద్, చంద్రశేఖర్, గంగాదాస్, లావణ్య, మనోజ్, నాగేందర్, నాగరాజు, నిపున్ స్వరూప్ పాల్గొన్నారు.

## పంచ కళ్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం / బాన్సువాడ :**బాన్సువాడ పట్టణంలోని టీచర్స్ కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం సిద్ది వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పంచ కళ్యాణ మహోత్సవంతో పాటు మహిళలు నోము వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో మహిళలు పూజలు నిర్వహించి ఒకరినొకరు నోములు పంచుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కమిటి సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

